# LGBTIQ న్యాయకత్వ శిక్షణ– ఇండియా

*Bengaluru – India, January – September 2017*

## LGBTIQ న్యాయకత్వ శిక్షణ – ఇండియా

**పరిచయం – గురి:**

సాలిడారిటీ ఫౌండేషన్ (సాలిడారిటీ) మరియు ది గే అండ్ లెస్బియన్ విక్టరీ ఇన్‌స్టిట్యూట్ (విక్టరీ) సంస్థలు, ఇండియాలో లైంగిక అల్ప సంఖ్యాకుల రాజకీయ నాయకత్వ శిక్షణ కార్యక్రమానికి  తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల నుండి అభ్యర్థుల  కొరకు ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమము జనవరి నుండి సెప్టెంబరు నెలలోపు జరగనున్నది. ఈ శిక్షణా కార్యక్రమం 2017 జనవరి మరియు జూలై నెలల మధ్య నాలుగు దఫాలుగా బెంగళూరులో జరుగుతుంది.

**మీరు ఇక్కడ క్లిక్ చేసి మీ అప్లికేషన్లను మాకు పంపించండి.**

ఆఖరు తేదీ : జనవరి 22nd, 2017.

**ఈ రాజకీయ నాయకత్వ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశ్యము** - లైంగిక అల్ప సంఖ్యాకుల నాయకత్వమును బలోపేతం చేయడానికి అవసరమైన సైద్ధాంతిక మరియు ఆచరణాత్మక విషయాంశాలను అందించడం మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడం మరియు రాజకీయ సంస్థలతో చర్చల ద్వారా సమానత్వ ఎజెండాతో ముందుకు వెళ్ళడానికై శిక్షణార్థులకు సరైన సాధనాలను కల్పించడం - ఈ శిక్షణ యొక్క ముఖ్యోద్దేశ్యము.  ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా భావి కమ్యూనిటీ లీడర్స్ కు మరియు శ్రేయోభిలాషులకు సమగ్రమైన మరియు రాజకీయేతర శిక్షణ ఇవ్వబడును.

ఇది మూడు రోజులపాటు నాలుగు దఫాలుగా జరుగుతుంది.  ఇందులో అవసరమైన సైద్ధాంతిక తరగతులు, గుంపులుగా పనిచేయడం మరియు వర్క్‌షాప్స్ ఉంటాయి.  వీటి ద్వారా శిక్షణార్థులు తమకు కావలసిన నైపుణ్యాలు మరియు సరైన సాధనాలను పొంది,  గొప్ప నాయకులుగా ఎదిగి ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడం మరియు తమ

కమ్యూనిటీలు ప్రాతినిధ్యం వహించేలాగా కార్యక్రమాలను చేస్తారు. ఈ తరగతులు కన్నడ, తెలుగు/ఇంగ్లీష్ భాషలందు నడుప బడును. భాష తర్జమా చేయ బడును.

సాలిడారిటీ ఫౌండేషన్ - సెక్స్ వర్కర్లు మరియు లైంగిక అల్ప సంఖ్యాకులకు ఫెలోషిప్ మరియు గ్రాంటులను అందజేయడం ద్వారా మద్దతునందించడానికై ఇటీవలనే ఏర్పాటు చేయబడిన ఒక భారతదేశ ఆధారిత ఫౌండేషన్. వనరులు, ఆలోచనలు మరియు పరిజ్ఞానము మధ్య ఒక వారధిగా సాలిడారిటీ ఫౌండేషన్ పని చేస్తుంది. సామాజిక మార్పుకు వారు ముందు వరుసలో ఉండి కృషి చేస్తారు.

ది గే & లెస్బియన్ విక్టరీ ఇన్స్టిట్యూట్, లెస్బియన్, గే, ద్విలింగ సంపర్కులు మరియు లింగమార్పిడి చెందిన వ్యక్తుల సంఖ్యను ప్రజా కార్యాలయాల యందు బహిరంగపరచి, వారి విజయానికి సహాయ సహకారాలను అందించడానికి పని చేస్తున్న ఒక యు.ఎస్ ఆధారిత స్వచ్ఛంద సేవా సంస్థ.

**LGBTIQ రాజకీయ న్యాయకత్వ శిక్షణ – ఇండియా మనకు అవసరమా?**

ప్రస్తుత భారత దేశంలో లైంగికత మరియు జెండర్ గుర్తింపు పబ్లిక్ స్థలాల్లో నిషేధింప బడింది. మన దేశంలో లైంగిక అల్ప సంఖ్యాకులు మరియు LGBTIQల సమానత్వం గూర్చి ప్రజాస్వామ్య సంస్థలు మాట్లాడితే ప్రతికూల పరిస్థిలను ఎదుర్కోన వలసి వస్తుంది. లైంగిక అల్ప సంఖ్యాకుల నాయకత్వమును బలోపేతం చేస్తూ వారిలో సమానత్వాన్ని పెంపొందిస్తూ మరియు వారి మీద జరుగుతున్న అత్యాచారాలను తగ్గించడానికి కృషి చేస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడం, వారి హక్కులను పొందడం, పబ్లిక్ రంగాలలో హోదాలను పొందడం మరియు వారి వారి కోరికలను బల్ల వద్దకు తీసుకొని రావలసిన అవసరం ఉంది.

సమర్థవంతమైన నాయకులుగా ఎదిగిన లైంగిక అల్ప సంఖ్యాకుల/ LGBTIQల నాయకత్వమును బలోపేతం చేయడం ద్వారా వారు రాజకీయ సంస్థలతో ఫలితాలు ఇచ్చే సంభాషణలు చేయగలరు. సమర్థవంతమైన నాయకులుగా ఎదిగిన LGBTIQలు సమానత్వాన్ని దేశ ఎజెండా లో పొందు పరచగలరు. మరియు సమర్థవంతంగా ఈ కమ్యూనిటీ ల మీద జరుగుతున్న అత్యాచారాలను ఎదుర్కోన గలరు. ఇదే విదంగా, ఈ LGBTIQల నాయకులూ రెండు విధాలైన విద్యను వారి సమాజానికి ఇవ్వగలరు - పబ్లిక్ అధికారులను LGBTIQల గూర్చిన విషయాల పట్ల ఆసక్తి చూపించే విదంగా మరియు రాష్ట్ర పరమైన సంస్థలలో జాగృతి కల్పించే పరికరంగా వ్యవహరించగలరు. మరియు వీరు LGBTIQలకు గొప్ప రోల్ మోడల్ గ ఉండ గలరు.

## 3. టార్గెట్ సభ్యులు - ఎంపిక విధానం

సాలిడారిటీ మరియు విక్టరీ సంస్థల వారు LGBTIQ కమ్యూనిటీ కి చెందిన 18 సం. లు పై బడిన 30 మందిని ఎన్నిక చేస్తారు, వారు భారత దేశ వాసులు, ముఖ్యంగా కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ప్రాంతాలకు చెంది వారుగా ఈ క్రింది చెప్పబడిన విషయాలు కలిగి ఉండాలి.

- లైంగిక అల్ప సంఖ్యాకుల/ LGBTIQ ఉండాలి
- ప్రజా స్వామ్య వ్యవస్థ లో పాల్గొనడానికి నిబద్దత,ఆసక్తి కలిగి ఉండాలి
- రాజకీయ అధికారులతో మరియు రాజకీయ నాయకులతో లైంగిక అల్ప సంఖ్యాకుల/ LGBTIQ లకు సమానత్వాన్ని పెంపొందించే అడ్వొకేసీ చేయ గలిగిన నిబద్దత కలిగి ఉండాలి
- పరిపక్వము, ప్రసార సామర్థ్యాలు, నేర్చుకొనడానికి ఆసక్తి, వాస్తవమైన గుణగణాలు కలిగిన వారుగా ఉండాలి. భిన్నత్వాలను ప్రశంచించే వారుగా ఉండాలి.
- సంస్థల వారు నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలి.

ఈ శిక్షణాలను నిర్వహించే సంస్థలకు భిన్నత్వతం పై ఖచ్చితమైన నిబ్బద్ధ ఉంది. ఇందు నిమిత్తం, మేము LGBTIQ లలో లెస్బియన్స్, బైసెక్సుల్ మహిళలు, ట్రాన్సజెండర్స్, ఇంటర్ సెక్స్ వారు, భాష సంధితులు, జాతి, మత పరమైన వారు, దళితులు, HIV సొంకింతులు, అంగవైకల్యం కలిగినవారు, ఇతర నిమ్నవర్గాల ప్రతినిధులను ప్రోత్సహిస్తాము.

**ఎంపిక విధానం:**

- సాలిడారిటీ మరియు విక్టరీ సంస్థలు ప్రాంతీయ మరియు ఆసక్తి కలిగిన సంస్థలతో కలిసి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- మొదటి దశ లో ఎంపిక చేసిన వారు - పూరించిన దరఖాస్తు ఫారము మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావాలి.
- ఈ ఎంపిక లో ప్రాంతీయ, జెండర్, వయసు, ఇతర స్వంత, సామాజిక గుణగణాలను పరిగణలో తీసుకొని విభిన్నమైన గ్రూప్ ను ఎంపిక చేయబడును.

## 4. అప్లికేషన్, ఆఖరి తేదీ మరియు స్కాలర్షిప్ లు

అప్లికేషన్స్ లు జనవరి 22nd, 2017 వరకు స్వీకరించబడును. చేయబడును

అప్లికేషన్ లను ఇంగ్లీష్, కన్నడ, తెలుగు భాషలలో పూర్తి చేయండి.

సాలిడారిటీ మరియు విక్టరీ సంస్థలు ట్రైనింగులకు స్కాలర్షిప్ లు ఇవ్వగలరు. అందులో ....

- ట్రైనింగ్
- మెటీరియల్స్
- రాను, పోను ప్రయాణ ఖర్చులు
- నివాస స్థలము
- భోజన వసతులు

**సమాచారం:**

మీకు ఇంకా ఏవైనా సమాచారం కావాలంటే, మాకు రాయండి: solidarityfoundation2013@gmail.com

**పాఠ్యంశం మరియు పరిశోధనా పద్ధతి:**

ఈ శిక్షణ లో నాలుగు అధ్యాయాలు (మోడ్యూల్స్), ప్రతీ అధ్యాయం మూడు రోజులు మరో ఏడు అక్షాలు చుట్టూ నిర్మించబడినది.

ఈ శిక్షణలలో తరగతి గది బోధన, వయోజన విద్య, తదితరులు పాల్గొన గలిగే పద్ధతులు, వ్యూహాలు, కలగలిపిన పరస్పరిక అధ్యాయాలను అమలు పరుస్తూ తదుపరి పర్యవేక్షణతోపాటు పాల్గొనే వారికి సహాయ సహకారాలను అందిస్తారు. ప్రతీ సెషన్ కు ఒక కీలకమైన అంశం వుంది, అది భారత నిపుణులచే నిర్వహించబడును. కన్సల్టింగ్ బృందం యొక్క నైపుణ్యం మెరుగు చేస్తూ కొన్ని సెషన్సలలో ఇతర నిపుణులు రావటం జరుగుతుంది. అకాడమీలో హాజరు అయిన అందరిని వర్గాలుగా విభజించి ఆ పై ప్రతీ రాత్రి వారు జట్లుగా ఎన్నో విధులు నిర్వహించేలా చూస్తారు.

<u>అధ్యాయం 1: పరివర్తన - సాధకులుగా ఎల్జిబిటిఐక్యు నాయకులు</u>

తేదీలు: 10, 11, 12 మార్చ్ 2017

**• లక్ష్యం: ప్రజాస్వామ్య ప్రక్రియల వైపు మొగ్గు చూపుతున్న ఎల్జిబిటిఐక్యు నాయకుల యొక్క ఆత్మవిశ్వాసాన్ని పునర్బలనం చేస్తూ భారత దేశపు ఎల్జిబిటిఐక్యు వర్గం వారి అవసరాల పట్ల ఇంటర్సెక్షనాలిటీ జ్ఞనంతో లోతైన అవగాహన కలిగిస్తుంది.**

**విభాగాలు:**

A. ఎల్జీబిటిఐక్యు  రాజకీయ న్యాయకత్వం

విషయాలు:

• రాజకీయ ప్రక్రియల్లో పాల్గొనేందుకు కారణాలు మరియు బహిరంగ ఎల్జీబిటిఐక్యు  నాయకులుగా ఎదిరించవలసిన అవరోధాలు. (మరియు స్త్రీ, దళిత వర్గాలనుంచి నేర్చుకున్న పాఠాలు)

• ఇంటర్సెక్టింగ్ గుర్తింపులను పర్యవేక్షించటం: ఎల్జీబిటిఐక్యు  అధికారులు, ఎల్జీబిటిఐక్యు  ప్రజలను మరియు వారి యావత్తు సమాజాన్ని ప్రాతినిధ్యం వహించటం

• చొచ్చుకుపోవుట: విజయవంతమైన ఎల్జీబిటిఐక్యు  రాజకీయ నాయకులు

• ఒక ఎల్జీబిటిఐక్యు అధికారిగా రాజకీయ పార్టీలను నడిపించటాని నేర్చుకోవటం

B. భారత దేశపు ఎల్జీబిటిఐక్యు  ప్రజల యొక్క అవసరాలని తెలుసుకోవటం:

విషయాలు:

• ఎల్జీబిటిఐక్యు  కుటుంబాలలో ప్రతీ ఒక్క వర్గం యొక్క ప్రాధాన్యతల పట్ల అవగాహన తెచ్చుకోవటం

• భారత దేశపు ఎల్జీబిటిఐక్యు  ప్రజలను ప్రభావితం చేసే చట్టాలు మరియు విధానాలు

• కులం, లింగ, వర్గం, మరియు ఎల్జీబిటిఐక్యు: వివక్షణాల ఇంట్రసెక్షణాలిటీస్

• అనుకూలుల మనస్సులను గెలుచుట: సమాచారం వినియోగించి సమానత్వంకి ధృడమైన వాదనను ప్రతిపాదించటం

• అనుకుకూలుల హృదయం గెలుచుట: విలువల భాషను ఉపయోగించటం

<u>అధ్యాయం 2: భారతీయ రాజకీయ వ్యవస్థ మరియు మానవ హక్కుల క్రియ విధానం</u>

**తేదీలు: 5, 6, 7 మే 2017**

• లక్ష్యం: భారత దేశం లోని రాజకీయ వ్యవస్థను మరియు మానవ హక్కుల క్రియ విధానములను అర్ధం చేసుకొనుట అంతే కాక వాటిని సమానత అభివృద్ధికి ఉపయోగ పడేలా చూచుట.

విభాగాలు:

A. భారత దేశము లో రాజకీయ వ్యవస్థ

విషయాలు:

• ప్రజాస్వామ్యం గురించి పరిచయం

• ప్రభావ శీలమయిన ప్రజాస్వామ్యం లోని ముఖ్యమైన అంశాలు

• భారత దేశపు రాజకీయ నిర్మాణాలు మరియు ఎన్నికల ప్రక్రియ

• స్థానిక స్థాయి ప్రభుత్వాలు: నిర్మాణం, పనితీరు, మరియు పదవి కోసం పోటీచేయటం

• రాజకీయ విధానాలను అభివృద్ధి చేయటం

• భారత రాజకీయ వ్యవస్థలో జరిగిన పౌర హక్కుల అభివృద్ధి యొక్క ఉదాహరణాలు

• రాజకీయ పార్టీలు: ముందుకు పోవుట

B. మానవ హక్కుల పరిరక్షణ క్రియ విధానం

విషయాలు:

• జాతీయ మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ప్రాథమిక వ్యవస్థ

• ఎల్జిబిటిఐక్యు ప్రజల సమానత్వానికి  అభివృద్ధి, మరియు ఉన్నతిని సాధ్యపరిచే ప్రస్తుత చట్టపరమైన, సంస్థ పరమైన ప్రాథమిక వ్యవస్థ

• మానవ హక్కుల ప్రాథమిక వ్యవస్థలో ఎల్జిబిటిఐక్యు వారి హక్కులు

• అధ్యాయం 3: సంభాషణ మరియు ఇంటర్-పర్సనల్ ప్రావీణ్యం

• మానవ హక్కుల ఉల్లంఘనం లో ముఖ్యమైన అభియోగాలు

<u>అధ్యాయం 3: న్యాయవాద, సంభాషణ మరియు మెస్సేజిగ్</u>

తేదీలు: 28, 29, 30 జులై 2017

• లక్ష్యం: రాజకీయ నాయకత్వంకై కీలక సంభాషణ మరియు సామాజిక నైపుణ్యాలని వృద్ధి చేయుట

విభాగాలు:

A. ఉపన్యాస కళ

• ఉపన్యాస కళకు మెళకువలు

• బాడీ లాంగ్వేజ్ మరియు కనపడే విధానం

• వాద ప్రతివాదములలో మెళకువలు

• పాత్రికేయ ఇంటర్వ్యూలు

B. సామాజిక నైపుణ్యాలు

• సంఘర్షణా తీర్మానం

• సమావేశాలు యొక్క కళ

• ఇతర వర్గాలతో కూటమి స్థాపించుట

**<u>అధ్యాయం 4: ఎన్నికల ప్రచార మెళకువలు</u>**

**తేదిలు: 18, 19, 20 సెప్టెంబర్ 2017**

**● లక్ష్యం: జయప్రదమయిన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుటకు అవసరమైన ప్రజ్ఞ సాధనాలు సమకూర్చటం**

**విభాగాలు:**

**విషయాలు:**

**● ఎన్నికల ప్రచార ప్రణాళికను తయారు చేయుట మరియు కొనసాగించుట**

**● ఎన్నికల ప్రచార సందేశం ను తయారు చేయుట**

**● ఓటర్లను సంప్రదించటానికి కావలసిన మెళకువలు**

**● ఎన్నికల ప్రచార పెట్టుబడి**

**● పేరు ప్రఖ్యాతలు**

**● ఎన్నికల ప్రచార సిబ్బంది మరియు వాలుంటీర్లు**

**● పొత్తులను ఏర్పర్చుట**